# "మనబడిలో  నా మధుర జ్ఞాపకాలు "

నేను నలమోతు వెంకటేశ్వర్లు, 6వ తరగతి నుండి 10వతరగతి (1984) వరకు చేకూరపాడు గ్రామం లోగల శ్రీ వేణుగోపాలస్వామి ఓరియంటల్ ఉన్నత పాఠశాలలోవిద్యాభ్యాసం కొనసాగించాను. 1962వ సంవత్సరములో స్థాపించబడి అరవైవసంతాలు పూర్తి చేసుకొన్న శుభసందర్భములో పూర్వవిధ్యార్థుల సహకారముతోవజ్రోత్సవ వేడుకను ఘనముగా నిర్వహించేందుకు మొదటి సన్నాహక సమావేశాన్నిజరగటానికి నాంది పలికిన శ్రీ శిరిగిరి తారకానాధ్ గారికి శుభాభివందనాలు.

ఈ సంతోష సమయాన పాఠశాల యాజమాన్యాన్ని, పూజ్య గురువులను స్మరించుకొనుటకు, పూర్వవిధ్యార్థులు అందరి జ్ఞాపకాలను గుర్తుచేసుకొనేందుకు వేదికను ఏర్పాటు చేసినందుకు దోహదపడిన మిత్రులందరికీ కృతజ్ఞతలు. మాతృ దేవో భవ, పితృ దేవో భవ, ఆచార్య దేవో భవ, అతిధి దేవో భవ" సూక్తులను నమ్ముతాను. ప్రపంచమంటే తెలియని మనకు ఉపాధ్యాయులు పాఠాలు భోదించేటప్పుడు విద్యార్థులపై చూపే శ్రద్ధ, విజ్ఞానాన్ని పెంపొందించేందుకు నిరంతరం కృషి చేసేవారు. క్రమశిక్షణాతో విద్యాబుద్ధులు పెడత్రోవ పడకుండా జాగ్రత్త వహించడమే గాక, ప్రేమాభిమానాలు చూపిస్తూ సొంత కుటుంబములో ఉన్నామన్న భావన కలిగించేది.

నేను తరగతి గదిలో Backbencher గా ఉండేవాడిని. చదువులో, Homework చెయ్యడంలో నిర్లక్ష్యం వలన టీచర్స్ కఠినముగా శిక్షించేవారు. డ్రాయింగ్ లో తోటి విద్యార్థుల కంటే అందముగా బొమ్మలు గీసేవాడిని. నేను బొమ్మలు గీసే విధానం పరిశీలించిన సైన్స్ టీచర్ సూర్యకుమారి మేడం గారు తగు సూచనలు చేసి నా చేత మనిషి జీర్ణ వ్యవస్థ డ్రాయింగ్ చార్ట్ వేయించారు. మనకు సైన్స్ ఎగ్జామ్స్ లో Imporatant Question గా వస్తుండేది.

రావూరి శ్రీను చెప్పినట్లు తరగతులు లేని సమయంలో విద్యార్థులందరితో సైన్స్ మేడం గారు ఆవరణలో పూల,పండ్ల ,కూరగాయ మొక్కలను నాటించి, వాటి పెంపకంపై అవగాహన కల్పించేవారు. సోషల్ మాస్టర్ సుబ్బారావు గారు స్వాతంత్రోద్యమము గురించి చేప్పేటప్పుడు చాలా ఆసక్తిగా ఉండేది. క్లాస్ రూమ్ లో ఏర్పాటు చేసిన Model Parliament Sessions లో పాల్గొన్నాను. Classes జరిగేటప్పుడు బైట తిరిగితే హెడ్ మాస్టర్ గురవయ్య గారు రేయ్ అని పిలిచి గట్టిగా మందలించేవారు. హిందీ మాస్టర్ వెంకటేశ్వర్లు గారు పదాలు స్పష్టముగా పలకనప్పుడు బెత్తముతో బెదిరించి పదాలు సరిగ్గా పలికించేవారు. పాఠం చెప్పడం అయిపోయిన తరువాత విద్యార్థులందరిని సరదా నవ్విస్తుండేవారు . సంస్కృత ఉపాధ్యాయులు (సుధాకర్ గారు, పిళ్ళై గారు ) శ్లోకాలు వాటి అర్థాలు వినసొంపుగా ఉండేవి.

పాఠశాల క్రీడమైదానంలో సాయంత్రవేళలలో డ్రిల్ మాస్టర్ కబడ్డీ, ఖోఖో,బాడ్మింటన్,పలు రకాల క్రీడలలో ఆసక్తిని పెంపొందించేవారు. టెన్త్ క్లాస్ ఫైనల్ ఎగ్జామ్స్ లో విద్యార్థుల ఉతీర్ణతశాతం పెంచేందుకు ఉపాధ్యాయులందరు ప్రత్యేక శ్రద్ధ వహించి రాత్రి వేళలలో రీడింగ్ క్లాస్సేస్ నిర్వహించేవారు. నాకు మంచి జీవితాన్ని,జ్ఞానాన్ని ప్రసాదించిన గురువుల వలన నేను ప్రస్తుతం South Central Railway, Vijayawada Division లో Commercial Supervisor గా విధులు నిర్వహిస్తున్నాను నా ఉన్నతికి కారణమైన ఉపాధ్యాయులందరికి జీవితాంతం రుణపడిఉంటాను.

పూర్వ విద్యార్థుల అనుభూతులను ,సలహాలను భవిష్యత్ తరాల వారికి తెలియజేయాలనే సంకల్పంతో పాఠశాల Website రూపకల్పనకు , పూర్వ విద్యార్థుల సంఘం స్థాపనకు అహర్నిశలు కృషిచేస్తున్న వారికి పేరుపేరునా ధన్యవాదములు. పాఠశాల వజ్రోత్సవ వేడుక శుభసమయాన నలభై సంవత్సరాల తరువాత మనమందరం పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకొనుటకు వేదిక ఏర్పాటుకు తోడ్పడుతున్న పూర్వ విద్యార్థులందిరికి శుభాభివందనములు

మీ .

నలమోతు వెంకటేశ్వర్లు,

10 వ తరగతి, 1984